# ఆయిల్ పామ్ సాగుతో స్థిర ఆదాయం





## కలెక్టర్ బాధావత్ శంకర్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఉరుకొండ మండలం లోని మాదారం గ్రామంలో శ్రీకాంత్ అనే రైతు కు చెందిన 10 ఎకరాలలో అయిల్ పామ్ తోటల ప్లాంటేషన్ మరో రైతు మొదటి ప్రాప్ కటింగ్ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కలెక్టర్ బాధావత్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లా అయిల్ పామ్ తోటలో సాగుకు అనుకూలంగా ఉన్నట్లు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా దిగుబడి బాగుంటుందని గతంలోనే జిల్లాను సందర్శించి ధ్రువీకరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగుకు ఉత్సాహం ఇస్తూ హెల్ప్ ఫామ్ పంటను పెంచే దిశగా రైతులకు అవసరమైన సాయాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం రైతు పొలంలో నాటిన ఆల్ఫా గేలలు రానున్న నాలుగవ సంవత్సరం నుంచి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది అని సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం, తాహసిల్దార్ యూసఫ్ అలీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మా నాయకుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి మరి మీ నాయకుడు ఎవరు..?

### తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవికాంత్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తల్ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్ల రవి కాంత్ గౌడ్ మాట్లాడుతూ నిన్న ఒక యూట్యూబ్ ఛానల్ తెలంగాణ వ్యాప్తంగా సర్వే నిర్వహించమని వాటి వివరాలని ప్రసారం చేసిన కథనం కట్టు కథ అని అది బీఆర్ఎస్ పార్టీ యొక్క అద్దె ఛానల్, వారు ప్రసారం చేసిన సర్వే కట్టు కథ మాత్రమేనని అందులో ఎలాంటి వాస్తవం లేదని, ఆ సర్వే యొక్క శాంపిల్ ఉంటే ప్రసారం చేయాలి కానీ ఒక నిజమైనా ఎలాంటి అవినీతి మచ్చ లేని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పైన తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని తెలిపారు. ఆ ఛానల్ ఇలాగే ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తదని, ఆ యూట్యూబ్ ఛానల్ క్లిపింగ్స్ పట్టుకుని బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా లో పోస్ట్ చేస్తూ శూనకానందం పొందుతున్నారని విమర్శించారు, బీఆర్ఎస్ నాయకులు ముందు వారి నాయకుడు ఎవరు అని తేల్చుకోవాలి కల్వకుర్తి నియోజకవర్గం లో మండలనికి ఒక నాయకుడు తాలూకా ఇంచార్జి అని గుంపులు కడుతున్నారు అందులో మీరు నాయకుడిని ఎంచుకొని ఆ తర్వాత మా నాయకుడి గురించి మాట్లాడాలిసిందింగా, అదే విదంగా మా నాయకుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి మళ్ళీ కల్వకుర్తి లో తిరిగి ఎమ్మెల్యే గా గెలిచేది కూడా కసిరెడ్డి నారాయణ రెడ్డి అని రవికాంత్ గౌడ్ తెలిపారు. తాలూకా లో ఏ గ్రామంలో అయినా ఒకసారి వెళ్లి చుడండి అభివృద్ధి పనులు ఎ విదంగా జరుగుతున్నాయి అని, ప్రతి గ్రామంలో 50 లక్షలకి మించి గత సంవత్సరా కాలం నుండి జరిగాయి అని తెలిపారు. సోషల్ మీడియా వేదిక గా అవక చివకలు మాట్లాడితే ఊరుకునేది లేదు అని మా నాయకుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహనంతో అని గమనిస్తున్నా రాని త్వరలో విమర్శకుల నోర్లు ముపిస్తామని ఘాటుగా విమర్శించారు, రాష్ట్రంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, గురుకుల ప్రవేశలు, రేషన్ కార్డు, రాజీవ్ యువ వికాసం, రైతు బందు, రుణ మాఫీ, కౌలు రైతు భరోసా, గ్రామాలలో అభివృద్ధి వీటి అని చూసి మతి చెడి తప్పుడు వ్యాకలు చేస్తున్న బారసా నాయకులు మారాలని కోరారు.

## కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రేపు మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మరియు కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొనడం జరుగుతుంది కావున మండలంలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూతు స్థాయి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ,అనుబంధ సంఘాల అధ్యక్షులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలి అని దోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ

### ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో కోనాపూర్ గ్రామంలో 10మంది గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ కడారి మల్లమ్మ యాదయ్య, కోనాపూర్ ఎం పి టి సి సరిత ,పంతు నాయక్, గ్రామ కార్యదర్శి రమ్య,మాజీ వార్డ్ సభ్యులు జజాల వెంకటయ్య, పురుగుల నరయ్య,కోనాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు, ఉప్పల వెంకటేష్ అభిమాన సంఘం సభ్యులు సురిగిమల్ల శేఖర్ , అకిటి యాదయ్య, సూరిగిమల్ల దేవేందర్, జంగయ్య, కడారి మల్లేష్, హలీం సార్,సిస్టర్స్ మార్తామాడెం,మైన మాడెం, ఆశవర్కర్స్ లావణ్య, స్వరూప, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారా నే మైనారిటీ ప్రజలు అభివృద్ధి

### మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ద్వారా మైనారిటీలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి పథకం ద్వారా వివిధ మండలాలకు చెందిన 6 మంది ముస్లిం మైనార్టీ మహిళలకుమంజూరు అయిన కుట్టు మిషన్ ల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి అనిత విజయ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి కెఎన్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా గారు మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ ఖాద్రి. యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ కొండల్ రెడ్డి. కసిరెడ్డి నారాయణరెడ్డి యువసేన సభ్యులు సలీం,కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న తోటి మిత్రులు



**అగ్నిధారన్యూష్ కమాన్ పూర్** ఆపద వస్తే తాము ఉన్నామని తోటి మిత్రులు ఆదుకొని పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన నగునూరి అనిల్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో ఖరీదైన చికిత్స చేయించుకున్నాడు. ఆయనతో 2003లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు కలిసి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అనిల్ తండ్రి నగునూరి నరసయ్యకు అందజేయడం జరిగింది. అలాగే దాతలు ముందుకు వచ్చి మరింత సహాయం చేయాలని ఆయన మిత్రులు చేర్నోజు చంద్రశేఖర్ ఈ సురేష్ ఏ సతీష్ కే సుమన్ తదితరులు కోరారు.

## కొనసాగుతున్న పీరీల పండుగ వేడుకలు



**అగ్నిధార న్యూష్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండల కేంద్రంలో మొహరం వేడుకలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం అన్నదాన దాత నగునూరి సరితసంతోష్ ( అమన్య శ్రీ) పద్మ గౌడ్ ఆధ్వర్యంలో అంగడి బజార్ పీరీల వద్ద మసీద్ దగ్గర అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది. పలువురికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మొహరం కమిటీ కమాన్ పూర్ వారికి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు అన్నదాన కార్యక్రమం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్ ఎస్ కె రఫిక్ పలిగిరి సత్యం ఎస్కె ఫహీం వెంకటేష్ నారగోని సరిత గౌడ్ మచ్చ అనిల్నీలం మధుకర్ పొన్నం సిద్ధార్థపొన్నం పవన్ హైదర్ పడాల సాయి గౌడ్ గడ్డం పరుశురాం గౌడ్ బుర్ర శ్రీహర్ష గౌడ్మెరుగు దుర్గయ్య వడ్లకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం వృక్షాలుగా పెంచుదాం



**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్**మొక్కలు నాటి వృక్షాలుగా పెంచుదామని పెద్దపల్లి లైన్స్ క్లబ్ ఎలైట్ మాజీ అధ్యక్షుడు కొంకటి శ్రీనివాస్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మహిళా నాయకురాలు దీపం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 100 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ హాజరై ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల పరిధిలో మొక్కలు నాటుకొని కాపాడాలని పేర్కొన్నారు. మొక్కలు నాటితే వృక్షాలుగా మారి కాలుష్యం నివారించిన వారం అవుతామని అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగిపోయిందని నేటి మొక్కలు రేపటి వృక్షాలుగా మారుతాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా ఒక్కొక్క మొక్క నాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అంబటి శంకర్ కారోబార్ బర్ల భూమయ్య ఏఎన్ఎం మెటల్ డా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ గ్రామాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తమకు సహకరించాలని ఆమె కోరారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రజా ప్రభుత్వంలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను స్థానిక మాజీ ఉప సర్పంచ్ అజీజ్ తో కలిసి పరిశీలించిన డిఈ, సురేష్, ఏఈ రామచంద్రయ్య, ఈ సందర్భంగా డి ఈ సురేష్ మాట్లాడుతూ,త్వరగా బేస్మెంట్ కంప్లీట్ చేసుకున్న వారికి మొదటి విడతలో బిల్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నాయకులు మాజీ ఉపసర్పంచ్ అజీజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు హీనా ఆరిఫ్, పులిజాల విష్ణు, గ్రామ పంచాయతీ కారోబార్ రవి తదితరులు.పాల్గొన్నారు.

